**పత్రికా ప్రకటన** **తేదీ.18-08-2018**

పశుసంవర్ధక శాఖలో ఉన్న జిల్లా ఆసుపత్రులు, ఏరియా వెటర్నరి ఆసుపత్రులు, ప్రైమరీ వెటర్నరి సెంటర్లు, సబ్ సెంటర్లలో ఉన్న ఎక్విప్ మెంట్, సౌకర్యాల వివరాలు రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె జోషి ఆదేశించారు.

శనివారం సచివాలయంలో పశుసంవర్ధక శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మత్స్యశాఖ కమీషనర్ సువర్ణ, డెయిరి యం.డి శ్రీనివాస రావు, కమీషనర్ PR&RD నీతూప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొబైల్ వెటర్నరి క్లీనిక్ ల పనితీరుపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ ప్రతి రోజు దాదాపు 3600 కాల్స్ వస్తున్నాయని, 30 వేల కేసులను శాఖ ద్వారా పరిష్కరించామన్నారు. వస్తున్న కాల్స్ పై విశ్లేషణ చేయాలని, అందుతున్న వైద్యం, సమయం, సిబ్బంది పనితీరును పరిశీలించాలన్నారు. Telangana State Veterinary Biological Research Institute పనితీరు పై ప్రత్యేకంగా నివేదిక రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాస్థాయి వెటర్నరి ఆసుపత్రి, 101 ఏరియా వెటర్నరి, 906 ప్రైమరీ వెటర్నరి, 1100 సబ్ సెంటర్ల ద్వారా పశువులకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

పశువులకు వ్యాక్సినేషన్, ఫర్టిలిటి క్యాంపులు, ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్, డీ వార్మింగ్ తదితర పనులు చేపడుతున్నామన్నారు. పశుసంవర్ధక శాఖకు 933 కోట్ల బడ్జెట్ కేటాయించామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి రోజు 3.68 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామన్నారు. దీనిని 5 లక్షలకు పెంచే ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. విజయ డెయిరికి మరింత ప్రాచుర్యం కల్పించాలని అధికారులను కోరారు.

2018-19 లో 75.80 కోట్ల ఫిష్ సీడ్ స్టాకుచేశామని, 24192 వాటర్ బాడీస్ లు వినియోగించి ప్రణాళిక రూపొందించామన్నారు. IFDS పరికరాలను మత్స్యకారులకు

పనిముట్లు, మోపెడ్లు అందిస్తున్నామన్నారు. చేపలకు సంబంధించి 43 మార్కెట్లు నిర్మించామని అన్నారు.

గొర్రెల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నదని, 3 లక్షల యూనిట్లు పంపిణీ చేశామని అన్నారు. పౌల్ట్రీ, మాంసం ఉత్పత్తులపై చర్చించారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలపై సి.యస్ సమీక్ష నిర్వహించారు. సి.యస్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశం జరిగింది. లైవ్ స్టాక్ రంగం అభివృద్ధిపై చర్చించారు. Feed, Fodder Development, Skill Development పై మాట్లాడారు. Rural Backyard Sheep, Rural Slaughter House నిర్మాణం, Chaff Cutters, Baling Machines, Straw Bales పంపిణీపై ప్రణాళిక రూపొందించాలన్నారు.

---

**జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం**